క్లుప్తంగా

పేద కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న సంఘ సభ్యులు

వేటపాలెం: చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణి జేటినగర్‌కు చెందిన దుండి మంగమ్మ (90) వృద్ధురాలు మంగళవారం మృతి చెందింది. పేదరికంలో ఉన్న కుటుంబ సభ్యులకు వృద్ధురాలి కర్మకాండల నిమిత్తం చీరాల నియోజకవర్గం జాగృతి రెడ్డి సంక్షేమ సంఘం ఆధర్యంలో కుటుంబ సభ్యులకు రూ. 10 వేల అర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. జాగృతి రెడ్డి సంఘం పేదరికంలో ఉన్న రెడ్లకు అన్నివిధాల అండగా ఉంటుందని సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు కంచి సాంబిరెడ్డి, కృష్ణారెడ్డి, ఢాకా రమణా రెడ్డి, బోయన నాగార్జునరెడ్డి, అప్పల శ్రీనివాసరెడ్డి, బడే శ్రీనివాసరెడ్డి, రొండా భరత్ రెడ్డి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందిస్తున్న హెచ్‌ఎం, దాత కుటుంబ సభ్యులు

కారంచేడు: తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చాడు ఓ పూర్వ విద్యార్థి. మండలంలోని స్వర్ణపాలెం గ్రామానికి చెందిన కుమ్మరి అలెగ్జాండర్ కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఇప్పుడు ఆయన ప్రస్తుతం ఒక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో మంగళవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఏ ఉమామహేశ్వరరావు, సీఆర్పీ వెంకాదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధిలో కార్యదర్శులు కీలకం



శిక్షణ పూర్తి చేసుకున్న ఉద్యోగులతో ఎంపీడీవో, అధికారులు

చీరాల టౌన్: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకమైనదని ఎంపీడీవో పి.శివసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయాల అన్ని శాఖల ఉద్యోగులకు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐసీడీఎస్ సిబ్బందికి రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామంగా రూపాంతరం చెందాలంటే ప్రజలందరూ స్వచ్ఛతకు, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలానే బుధ గురువారాల్లో రెండురోజుల పాటు మరో బ్యాచ్‌కు శిక్షణ అందిస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.గోపీకృష్ణ, ఈవోఆర్డీ రామకృష్ణ, ఏపీఎం మధుసూదన్, సెక్రటరీలు, వీఆర్వోలు ఉన్నారు.

అధ్యాపక సంఘ నాయకులకు సన్మానం



పదవులు పొందిన అధ్యాపకులను సత్కరించిన ప్రిన్సిపాల్, సహచరులు

అద్దంకి: రాష్ట్ర అధ్యాపక సంఘానికి అద్దంకి కట్టారామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల నుంచి నలుగురు అధ్యాపకులు ఎన్నికయ్యారు. వారిని మంగళశారం కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కార్యదర్శిగా డాక్టర్ చిలక అనిత, జోనల్ స్థాయిలో చల్లా ప్రసాద్, జిల్లా స్థాయిలో డాక్టర్ నాయిూం, అశోక్ కావడం ఆనందంగా ఉందన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

పర్చూరు (చినగంజాం): సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎంపీడీఓ వీ ప్రద్యుమ్నకుమార్ అన్నారు. గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై రెండో బ్యాచ్ రెండో రోజు శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న వనరులను ఉపయోగించుకొని వాటి ద్వారా సుస్థిరమైన అభివృద్ధి జరగాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కే సత్యనారాయణ, మండలంలోని కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, ఎనర్జీ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, వీపీఏలు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెంలో మద్యం షాపులు బార్లుగా అవతారం

సిట్టింగ్ వేయ్.. సిప్ చేయ్

- 24 గంటలు మద్యం విక్రయాలు
- వైన్ షాపు ప్రాంగణంలోనే మద్యం తాగుతున్న మందుబాబులు
- నివాస గృహాల మధ్యలో మందుబాబుల హల్‌చల్
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

వేటపాలెం:

కూటమి ప్రభుత్వం వచ్చాక నాణ్యమైన విద్య బదులు నాణ్యమైన మందు దొరుకుతోంది. వచ్చీరాగానే మద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి మద్యం అమ్మకాలు పెంచేలా చేసి పేద, మధ్యతరగతి కుటుంబాలను జీవితాలను నాశనం చేస్తోంది. కూటమి ప్రభుత్వం విచ్చల విడిగా మద్యం షాపులకు లైసెన్స్‌లు మంజూరు చేసింది. ఇంకా షాపులు దక్కించుకొన్న యజమానులు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. ఒక వైపు సందు సందుకు మద్యం షాపులు ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నారు. మరో వైపు ఆదాయం సరిపోవడం లేదన్నట్లుగా ఏకంగా వైన్ షాపుల వద్దనే మందు బాబులకు మద్యం తాగడానికి అనుమతిస్తున్నారు. ఇది చాలదన్నట్లుగా ఏకంగా వైన్ షాపు ఆవరణలోనే ప్రత్యేకంగా పెద్ద షెడ్డు ఏర్పాటు చేసి బార్లను తలపించేలా మందుబాలు తాగడానికి సిట్టింగ్‌లు, ఆహార పదార్థాలు ఏర్పాటు చేస్తున్నారు.



వేటపాలెం పోలీస్ స్టేషన్ రోడ్డులో వైన్ షాపు వద్ద మందుబాబుల సిట్టింగ్ కోసం ఏర్పాటు చేస్తున్న రేకుల షెడ్డు

ధనార్జనే ప్రధాన ధ్యేయం..

వేటపాలెం ప్రాంతంలో వైన్ షాపుల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉంచుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు షాపులను తెరిచి మద్యం విక్రయాలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే మందుబాబులకు అనువుగా ధనార్జనే ధ్యేయంగా షాపు యజమానులు షాపులను అందుబాటులో ఉంచుతున్నారు. దీనికి అనుగుణంగా రాత్రి డ్యూటీలో సిబ్బందిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ సిబ్బంది మద్యం షాపులో రాత్రి పూట బసచేస్తాడు. రాత్రి మందుబాబులు వచ్చి తలుపు తడితే పక్కనే ఉన్న కౌంటర్ తలుపు తీసి మద్యం బాటిళ్ల అందిస్తారు. ఏమి తెలియనట్లు తిరిగి కౌంటర్ తలుపు మూసి వేస్తాడు. ఈవిధంగా రాత్రి వ్యాపారులు నిర్వహిస్తూ మందుబాబులకు అందుబాటులో ఉంటున్నారు. ఇకపోతే ఉదయం టీ బంకులు తెరిచే విధంగా ఉదయం 8 గంటలకే వైన్ షాపులు తెరిచి విక్రయాలు చేస్తున్నారు.

కళ్లు మూసుకున్న అబ్కారీ శాఖ..

విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలుస్తున్నా, పర్మిట్ రూమ్‌లలో మద్యం విక్రయాలు జరుగుతున్నా అబ్కారీ అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా మద్యం అక్రమ విక్రయాలు సాగుతున్నా అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైన్ షాపులు, బెల్ట్ షాపుల నుంచి నెలవారి మామూళ్లు ఫిక్స్ చేసుకున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. క్షేత్రస్థాయి అధికారులు వ్యాపారులతో మిలాఖత్ అయ్యారు. నెలకు తమకు ఇంత ముట్టజెప్పాలని ఒప్పటికూ ఒప్పందాలు సైతం కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్నా. అబ్కారిశాఖ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైన్ షాపుల వద్ద తనిఖీ చేసిన దాఖలాలు లేవు. జిల్లా స్థాయి ఉన్నతాధికారి సైతం కేవలం కార్యాలయానికే పరిమితమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ రూమ్‌లు..



వైన్ షాపు ప్రాంగణంలోనే మద్యం తాగుతున్న మద్యం ప్రియుడు

మద్యం దుకాణాలకు పర్మిట్ రూమ్‌లకు అబ్కారీ శాఖ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. వేటపాలెంలో మద్యం షాపుల్లో సిట్టింగ్‌లు ఏర్పాటు చేస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచుతూ అక్కడే కూర్చొని తాగేందుకు అవకాశం కల్పిస్తున్నారు. కస్టమర్లను ఆకర్షించేందకు బార్ అండ్ రెస్టారెంట్ల తరహా సౌకర్యాలు కల్పిస్తున్నారు. వైన్ షాపు ముందు పెద్ద పెద్ద రేకుల షెడ్డులు ఏర్పాటు చేసి బార్‌లను తలపించే విధంగా సిట్టింగులకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ షాపులు నివాస గృహాలమధ్యలో ఉంటంతో మందుబాలు పూటుగా తాగి అక్కడే హల్‌చల్ చేస్తున్నారు.

> **నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలి..**
> షాపుల దగ్గర సిట్టింగ్ ఏర్పాటు చేయడం నేరం. వీటిపై రెండు ప్రత్యేక బందాలు తిరుగుతున్నాయి. అటువంటివి మాదృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం. సమయానికి అనుగుణంగా మాత్రమే మద్యం షాపులు నిర్వహించుకోవాలి. చెప్పిన సమయం కంటే ముందుగా.. లేటుగా మూసేసినా చర్యలు తీసుకుంటాం.
> – నాగేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ

రిటైర్డ్ ఉద్యోగుల సేవలు శ్లాఘనీయం



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సభ్యులు

చినగంజాం: రిటైర్డ్ ఉపాధ్యాయులు తమ ఉద్యోగ సమయంలో ప్రజలకు అందించిన సేవలు శ్లాఘనీయం అని రిటైర్డ్ నగరపాలక కమిషనర్ టీఏ స్వార్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక భావన్నారాయణ స్వామి కళ్యాణ మండప ఆవరణలో రిటైర్డ్ ఉద్యోగులు సంఘం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు ఏడుగుండ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి మండల పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు కలిసి ఉండి తమ సమస్యలను ప్రభుత్వంతో పోరాడి పరిష్కరించుకోవాలని సూచించారు. రిటైర్ ఉద్యోగుల్లో 75 ఏళ్ల పూర్తి చేసుకున్న ఏడుగుండ్ల నాగేశ్వరరావు, గంటా వెంకటస్వామి, పల్లపోలు ప్రభాకర విఠల్‌రావులను దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కుర్రి రామసుబ్బారావు, షేక్ హబీబుల్లా, సైకం వెంకటేశ్వర్లు, అక్కల రామకృష్ణారెడ్డి, అక్కల చంద్రారెడ్డి, పర్వతరెడ్డి హరిబాబు, పాపారావు, గంటా బ్రహ్మయ్య, పల్లపోలు మాధవరావు, శరభారావు, ముసలయ్య, పుండరీకాక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి పెన్షనర్ల సమస్యలు



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

చీరాల అర్బన్: పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆసంఘ జిల్లా అధ్యక్షుడు కోడూరి ఏకాంబరేశ్వరబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాపరాజుతోటలోని ఎస్‌జె రంగనాయకులు బాపనమ్మ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు సంఘం చీరాల యూనిట్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వైవీ నరసింహారావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండర్‌ను చీరాల ఎస్టీఓ ఎం.సుబ్బారావు ఆవిష్కరించారు. అలానే సంఘ సీనియర్ సభ్యులు 40 మందిని ఎస్టీఓ ఎం.సుబ్బారావు సన్మానించారు. కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.సిద్ధయ్య, జిల్లా కోశాధికారి ఎస్‌వీ బ్రహ్మం, భాగి కృష్ణమూర్తి, దామర్ల బాపయ్య, గోర్రుని శివప్రసాదరావు, గుత్తి శివకుమార్, మార్కాపురం వెంకటరామారావు, పల్లపోతు రామనాగేశ్వరగుప్త, నక్కా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు



రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చీరాల రూరల్: రైళ్లలో అక్రమంగా మానవ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే పోలీసులు పేర్కొన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాపట్ల ఆధ్వర్యంలో రెస్క్యూ క్యాంపెయినింగ్ ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీరాల స్టేషన్, పట్టణంలోని వివిధ దుకాణాలు, వ్యాపార సముదాయాలు, మెకానిక్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. ముందుగా రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బంది కార్మిక శాఖ, షాడోస్ సంస్థతో కలసి రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై, రైలు బోగీల్లో తనిఖీలు నిర్వహించి చైల్డ్ లేబర్, మానవ అక్రమ రవాణా గురించి ప్రయాణికులకు వివరించారు. అనంతరం పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలు, దుకాణాలు, మెకానిక్ షాపుల్లో చైల్డ్ లేబర్ కోసం తనిఖీలు చేపట్టి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్నపిల్లలను పనులలో పెట్టుకుని వెచ్చి చాకిరీ చేయించడం నేరమని చెప్పారు. అలానే మానవ అక్రమ రవాణాలకు పాల్పడితే జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైల్వే సీఐ బి. చంద్రశేఖరరావు, ఏఎస్సై రమాదేవి, కార్మిక శాఖాధికారి ఏఎల్‌వో రామకృష్ణ, షాడోస్ సంస్థ నిర్వాహకులు న్యాయవాది ఎ. రాజా సాల్మన్, భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ సాబ్జీ సేవలు మరువలేనివి



మాజీ ఎమ్మెల్సీ సాబ్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కారంచేడు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గతంలో ఎన్నో పోరాటాలతో సేవలు అందించిన షేక్ సాబ్జీ సేవలను ప్రతి ఉపాధ్యాయుడు గుర్తుపెట్టుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భవనం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం కారంచేడులో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉండి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన షేక్ సాబ్జీ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం ఆయన నిరంతర సేవ, పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ బాపట్ల జిల్లా కార్యదర్శి రావి పద్మావతి, మండల ఉపాధ్యక్షుడు పావులూరి శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు యూ భవానీప్రసాద్, వీ బాబూరావు, పారి కోటేశ్వరరావు, మీరావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాపుల రక్షణకు ఏసుక్రీస్తు జననం



మార్టూరులో వాక్య సందేశం ఇస్తున్న పాస్టర్లు



పంగులూరులో సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎంపీడీవో



పర్చూరులో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్‌లు



చీరాలలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహిస్తున్న పాస్టర్లు

పర్చూరు (చినగంజాం): పాపులను రక్షించేందుకు ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి వచ్చారని రెవరెండ్ డాక్టర్ లూథర్ శాస్త్రి అన్నారు. మంగళవారం స్థానిక రోటరీ భవన్‌లో మండల గాస్పెల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ సమైక్య క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. అనంతరం చీరాల ప్రేమ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఐ బాబురావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, జాలి, దయ గుణాలకు ప్రతీక అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో గాస్పెల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షాలేం రాజు, గౌరవాధ్యక్షుడు ప్రేమయ్య, ఉపాధ్యక్షులు పాపారావు, అతిథులు బిరుదు నాగేశ్వరరావు, పులిపాటి రవి, బెంజిమన్ శాంతకుమార్, శ్యామూల్, పాల్, సామ్యూల్ జాన్, వెంకటరావు పాల్గొన్నారు.

మార్టూరు: హోసన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్లు ప్రకాశం ఏసోబు, డేవిడ్‌రాజులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జే.పంగులూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వరూపరాణి అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అంతకు ముందు పాస్టర్ రవి ప్రార్థనలు చేసి క్రీస్తు బోధనలను తెలియజేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి సుమంత్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ తానికొండ రమేష్, పంచాయతీరాజ్ ఏఈ గద్దం హనుమంతురావు, ఏపీఓ కే సంతోషమ్మ, ఏపీఎం జ్యోతి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బి రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతుల పంపిణీ..

చినగంజాం: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చినగంజాం అంబేద్కర్ నగర్‌లో నిర్వహిస్తున్న క్రిస్మస్ క్యారెల్స్‌లో పాల్గొంటున్న చిన్నారులకు పలువురు బహుమతులు అందజేశారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన మేడికొండ రామస్వామి చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేడికొండ వెంకన్న, అంబేద్కర్ యూత్ సభ్యులు నిఖిల్, పాదర్తి రవి, వంశీ, బడుగు వత్తనియేలు, అజయ్, జాన్‌పాల్, బేతాళ స్వప్న, మాధురి, క్యారెల్స్ నిర్వాహకులు మేకల మేషక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాస్టర్స్ క్రిస్మస్ వేడుకలు ..

చీరాల రూరల్: చీరాల పట్టణ పాస్టర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం పాస్టర్స్ క్రిస్మస్ వేడుకలు స్థానిక హారిస్‌పేట వద్దగల సెవెంత్ డే చర్చిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రెవరెండ్ మూకిరి రత్నశేఖర్ దేవుని వాక్య సందేశాలు అందించారు. కార్యక్రమం అనంతరం పాస్టర్లకు నూతన వస్త్రాలను బహుకరించి ప్రేమ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రెవరెండ్ మూకిరి రత్నశేఖర్, అధ్యక్షుడు పాస్టర్ జాలా రాజేష్, సువార్తికులు యడం రవిశంకర్, కెల్విన్, యంద్రపాటి జాన్సన్, జి. రమేష్, పాల్, రాజా సాల్మన్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, నిత్యావసరాలు పంపిణీ



ఆ వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న దాతలు

ఇంకొల్లు (చినగంజాం): వృద్ధాశ్రమంలో దాతలు కుట్టుమిషన్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇంకొల్లు రోటేరియన్ జెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె గోరంట్ల రామాంజమ్మ, భర్త ప్రవీణ్‌ల కుమార్తె నేహా పుట్టినరోజు పురస్కరించుకొని గంగవరంలోని మదర్ థెరిసా వృద్ధుల ఆశ్రమంలో నిత్యావసర సరుకులు మంగళవారం అందజేశారు. రోటరీ క్లబ్ ద్వారా ఇద్దరు పేద మహిళలకు సుమారు రూ.12 వేల విలువ కలిగిన కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రమంలో ప్రహరీ నిర్మాణం కోసం రోటేరియన్ వత్సవాయి రాఘవరాజు, సోమేపల్లి రామ్మోహన్‌రావులు ఒక్కొక్కరు రూ. 10 వేల చొప్పున విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు బీ వరప్రసాదరావు, వంకాయలపాటి శ్రీమన్నారాయణ, గోరంట్ల రామాంజమ్మ, గోరంట్ల ప్రవీణ్, సోమేపల్లి రామ్మోహనరావు, పాల్గొన్నారు.

వరి నూర్పిళ్లు వాయిదా వేసుకోవాలి



మొక్కజొన్న పొలాలను పరిశీలిస్తున్న ఏవో

బల్లికురవ: అల్పపీడన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి నూర్పిళ్లు నాలుగు రోజులు వాయిదా వేసుకోవాలని ఏవో ఎస్‌వీపీ కుమారి కోరారు. మంగళవారం మండలంలోని కొణిదెన, కే రాజుపాలెం గ్రామాల్లో మొక్కజొన్న, పప్పుశనగ పొలాలను ఆమె పరిశీలించారు. రబీలో సాగుచేసిన పప్పుశనగలో కత్తెర పురుగు, లద్దెపురుగు ఆశించాయన్నారు. వీటి నివారణకు ఎకరాకు 80 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారీ చేసుకోవాలన్నారు. మొక్కజొన్నకు కార్బోఫ్యూరాన్ త్రిజీ గుళికలు ఎకరాకు 3 కిలోలు వేసుకోవాలని ఆమె వివరించారు.

యద్దనపూడి: సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టటం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి మేరమ్మ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని గన్నవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

12 మందికి కుట్టు మిషన్లు పంపిణీ



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

మార్టూరు: మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 12 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన బీజీ ఆర్ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థ ఆర్థిక సహాయంతో స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో 12 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. కోటేశ్వరరావు, ఎం. సాంబశివరావు, కోశాధికారి జి. శ్రీనివాసరావు, మహిళలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో ఉపయోగం

జే.పంగులూరు: రెవెన్యూ సదస్సుల్లో రైతులు పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు కోరారు. మండలంలోని బూదవాడ గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన ప్రసంగించారు. సదస్సులో వచ్చిన సమస్యలను అధికారులు 45 రోజుల్లో పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. వీఆర్‌ఓలు, సర్వేయర్లు గ్రామంలో రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంగులూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, సర్వేయర్ సురేష్, పలువురు రెవెన్యూ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

కారంచేడు: గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులలో తమ బిడ్డల బాల్య వివాహ వ్యవస్థలపై సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఐసీడీఎస్ ఇంకొల్లు ప్రాజెక్టు సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రం కారంచేడు మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీడీఓ నేతాజీ అధ్యక్షతన నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ తరగతిలో ఆమె పలు విషయాలపై చర్చించారు. చిన్నతనంలో బిడ్డలకు వివాహాలు చేయడం వలన వారిలో సరైన అవగాహన లేక అనారోగ్య పాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ, డాక్టర్ హస్మప్రియ పాల్గొన్నారు.